
నమస్తే తెలంగాణ
నిపుణ III
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీ పరీక్షల ప్రత్యేకం
మంగళవారం 31 అక్టోబర్ 2023

ఒక డయా అయస్కాంత పదార్థాన్ని అయస్కాంత ఉత్తర లేదా దక్షిణ ధ్రువం వద్దకు తీసుకువస్తే అది?
ధ్రువాలతో వికర్షితమవుతుంది

సిమెంట్ రోడ్లను వేసేటప్పుడు మధ్యలో ఖాళీలను వదులుతారు ఎందుకు?
ఎండాకాలంలో వ్యాకోచం వల్ల పగుళ్లు రాకుండా

తడిగా ఉన్న టవల్‌ను దులిపినప్పుడు దానిలోని నీటి బిందువులు బయటకు రావడానికి కారణం?
జడత్వం

# అయస్కాంత పదార్థాలతో చికిత్స చేయడాన్ని ఏమంటారు?




**1. మహాత్మాగాంధీ రాజకీయ గురువు ఎవరు?**
1) గోఖలే
2) దాదాభాయ్ నౌరోజీ
3) రనడే 4) ఎ.ఒ.హ్యూమ్

**2. కింది వాటిలో తప్పుగా జతపరచింది ఏది?**
1) బెంగాల్ విభజన–1905
2) సైమన్ కమిషన్ –1925
3) గాంధీ –ఇర్విన్ ఒప్పందం –1931
4) క్రిప్స్ రాయబారం–1942

**3. కింది జాబితాలను జత చేయండి?**

| జాబితా–1 | జాబితా–2 |
|---|---|
| ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ | 1) నీల్‌దర్పణ్ |
| బి) దాదాభాయ్ నౌరోజీ | 2) ఎకనమిక్ హిస్టరీ ఆఫ్ ఇండియా |
| సి) దీనబంధు మిత్రా | 3) గోరా |
| డి) ఆర్.సి.దత్ | 4) పావర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా |

1) ఎ–3, బి–4, సి–2, డి–1
2) ఎ–3, బి–2, సి–4, డి–1
3) ఎ–3, బి–2, సి–1, డి–4
4) ఎ–3, బి–4, సి–1, డి–2

**4. ఒకే జాతి, ఒకే దైవం, ఒకే మతం అందరికీ'' అని బోధించినది?**
1) భాగ్యరెడ్డి వర్మ 2) నారాయణగురు
3) జ్యోతిరావు పూలే 4) అనీబీసెంట్

**5. కింది వాటిలో తప్పుగా జతపరచినది ఏది?**
1) సిపాయిల తిరుగుబాటు–1857
2) ప్లాసీ యుద్ధం–1757
3) మూడో పానిపట్టు యుద్ధం –1761
4) బక్సార్ యుద్ధం–1864

**6. కింది వాఖ్యలను పరిశీలించండి.**
కారన్‌వాలిస్ బెంగాల్‌లో శాశ్వతశిస్తు నిర్ణయ విధానం ప్రవేశ పెట్టడంతో..
ఎ) జమీందార్లకు గల భూయాజమాన్యాలు తొలగించడం
బి) జమీందార్లకు దయాదాక్షిణ్యాలతో రాయితీలివ్వడం
సి) కంపెనీకి స్థిరమైన ఆదాయం కల్పించటం
డి) జమీందార్లను కంపెనీకి విశ్వాసపాత్రులుగా చేయడం
**సరైనవి ఏవి?**
1) ఎ, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, సి

**7. గోవా కంటే ముందు పోర్చుగీసువారి ప్రధాన స్థావరం ఏది?**
1) తల్లికోట 2) కాననూర్
3) కొచ్చిన్ 4) క్విలన్

**8. శివాజీని అత్యంత ప్రభావితం చేసిన అతడి తల్లి జిజియాబాయి ఏ వంశానికి చెందిన వారు?**
1) పాండ్య 2) యాదవ
3) చేర 4) రాష్ట్రకూట

**9. మొఘల్ పాలకుల సైనిక వ్యవస్థ**
1) జాగీర్దారీ వ్యవస్థ
2) ఇజర్దారీ వ్యవస్థ
3) మున్సబ్‌దారీ వ్యవస్థ
4) తాలూక్‌దారీ వ్యవస్థ

**10. కింది రాజవంశాలు వారి రాజధానులతో జతపరచండి.**
ఎ) ఇమాద్ షాహీలు 1) బీజాపూర్
బి) ఆదిల్ షాహీలు 2) గోల్కొండ
సి) బరీద్‌షాహీలు 3) బిరార్
డి) కుతుబ్ షాహీలు 4) బీదర్
ఇ) నిజాం షాహీలు 5) అహ్మద్ నగర్
1) ఎ–3, బి–1, సి–4, డి–2, ఇ–5
2) ఎ–3, బి–4, సి–1, డి–5, ఇ–2
3) ఎ–5, బి–3, సి–4, డి–1, ఇ–2
4) ఎ–3, బి–4, సి–2, డి–5, ఇ–1

**11. 'జోర్వే' సంస్కృతి ఏ కాలానికి చెందినది?**
1) తామ్రశిలా యుగం
2) బృహత్ శిలా యుగం
3) మధ్యరాతి యుగం
4) ఇనుపలోహ యుగం

**12. కింది వాటిలో సరి కానిదేది?**
1) లోథాల్‌లో మాత్రమే ఇళ్లకు కిటికీలు, తలుపులు ప్రధాన రహదారి వైపు నిర్మించారు.
2) ధోలవీరలో మాత్రమే మధ్యనగరం కనిపిస్తుంది
3) మొహెంజోదారోలో మాత్రమే కాల్చిన ఇటుకలను ఉపయోగించారు
4) చన్హుదారోలో మాత్రమే నిర్మాణం జరగలేదు.

**13. మగధ సామ్రాజ్య కాలం?**
1) క్రీ.పూ 6–4 శతాబ్దాలు
2) క్రీ.పూ 5–3 శతాబ్దాలు
3) క్రీ.పూ 3–2 శతాబ్దాలు
4) క్రీ.పూ 2–1 శతాబ్దాలు

**14. ఏ పల్లవరాజు కాలంలో హుయాన్‌త్సాంగ్ సందర్శించాడు?**
1) మొదటి నరసింహవర్మ
2) మొదటి మహేంద్రవర్మ
3) రెండో మహేంద్రవర్మ
4) నందివర్మ

**15. నవరత్నాల్లో అగ్రగణ్యుడైన కాళిదాసుకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
1) కాళిదాసు రచించిన నాటకాలు–మాళవి కాగ్నిమిత్రం అభిజ్ఞాన శాకుంతలం, విక్రమోర్వశీయం
2) కాళిదాసు రచించిన కావ్యాలు–రఘు వంశం, మేఘదూతం, కుమార సంభవం
3) కాళిదాసు రచించిన పద్యకావ్యం–రుతు సంహారం
4) పైవన్నీ

**16. సైమన్ కమిషన్‌ను బ్రిటిష్ ప్రధాని బాల్డ్విన్ ఎప్పుడు ప్రకటించాడు?**
1) 1927 జనవరి 2) 1927 ఆగస్టు
3) 1927 నవంబర్
4) 1927 డిసెంబర్

**17. కింది వాటిని జతపరుచండి?**
ఎ) అత్యవసర పరిస్థితికి సంబంధించిన అంశాలు 1) అమెరికా రాజ్యాంగం
బి) ఆదేశిక సూత్రాలు 2) జర్మన్ రాజ్యాంగం
సి) ప్రాథమిక హక్కులు 3) బ్రిటన్ రాజ్యాంగం
డి) పార్లమెంటరీ తరహాప్రభుత్వం 4) ఐరిష్ రాజ్యాంగం
1) ఎ–3, బి–4, సి–1, డి–2 2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–2, బి–4, సి–1, డి–3 4) ఎ–4, బి–3, సి–1, డి–2

**18. భారత రాజ్యాంగంలో ఆర్థిక న్యాయం అనే భావన ఎక్కడ పొందు పరిచారు?**
1) ప్రవేశిక, ప్రాథమిక హక్కులు
2) ప్రవేశిక, ఆదేశిక సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు
4) పైవేవికావు

**19. కింది వాటిలో రాజ్యాంగ మౌలిక లక్షణం కానిది ఏది?**
1) సమాఖ్య 2) లౌకిక వాదం
3) న్యాయ సమీక్షాధికారం
4) న్యాయస్థాన క్రియాశీలత

**20. భారత పార్లమెంట్ 1956లో ఎన్ని రాష్ట్రాల ఏర్పాటుకు రాష్ట్రాల పునర్విభజన కమిషన్‌ను నియమించింది?**
1) 16 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలు
2) 15 రాష్ట్రాలు 5 కేంద్ర పాలిత ప్రాంతాలు
3) 14 రాష్ట్రాలు 6 కేంద్ర పాలిత ప్రాంతాలు
4) 24 రాష్ట్రాలు 9 కేంద్ర పాలిత ప్రాంతాలు

**21. కింది వాటిని జతపరచండి.**

| అధికరణలు | హక్కులు |
|---|---|
| ఎ) 19 (1ఎ) | 1) వాక్ స్వాతంత్ర్యం |
| బి) 19 (1బి) | 2) సభలు, సమావేశాలు నిర్వహించుకోవడం |
| సి) 19 (1సి) | 3) సంఘాలు ఏర్పాటు చేసుకోవడం |
| డి) 19 (1జి) | 4) వృత్తి స్వాతంత్ర్యం |

1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–3, బి–4, సి–1, డి–2
3) ఎ–1, బి–2, సి–3, డి–4
4) ఎ–2, బి–1, సి–4, డి–3

**22. ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాల మధ్య వ్యత్యాసాలు ఏవి?**
ఎ) ప్రాథమిక హక్కులు ప్రభుత్వానికి వ్యతిరేక అంశాలు, అయితే ఆదేశిక సూత్రాలు అనుకూల అంశాలు
బి) ప్రాథమిక హక్కులు న్యాయ సమ్మతమైనవి కాని ఆదేశిక సూత్రాలు న్యాయ సమ్మతమైనవి కాదు
సి) ప్రాథమిక హక్కులు రాజ్యాంగ ఆధారాన్ని కలిగి వుంటే ఆదేశిక సూత్రాలు కేవలం ఒడంబడికల ఆధారమైనవి
డి) ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలకు మధ్య వివాదం వస్తే హక్కులే చెల్లుబాటు అవుతాయి.
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 3) ఎ, బి, సి, డి

**23. ఉపరాష్ట్రపతి పదవికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?**
1) 35 ఏళ్లు నిండి ఉండాలి
2) పార్లమెంటుకు ఎన్నికవరాదు
3) రాజ్యసభకు ఎన్నిక కావడానికి అర్హతలు ఉండాలి
4) భారతీయ పౌరుడై ఉండాలి.

**24. కింది వాటిలో ప్రాథమిక విధులుగా భారత రాజ్యాంగం నిర్ణయించినవి ఏవి?**
ఎ) దేశ రక్షణ
బి) ఆదాయం పన్ను చెల్లించడం
సి) మన సంక్లిష్ట సంస్కృతికి సంబంధించిన సంపన్న వారసత్వాన్ని పరిరక్షించుకోవడం
డి) ప్రభుత్వ ఆస్తిని కాపాడటం
**కింద ఇచ్చిన సంకేతాల నుంచి సరైన సమాధానం ఎంపిక చేయండి.**
1) ఎ, బి 2) బి, డి
3) ఎ, బి, డి 4) ఎ, సి, డి

**25. భారత రాజ్యాంగాన్ని అనుసరించి షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలవారి సీట్ల రిజర్వేషన్ కింది వాటిలో దేనికి ఇవ్వలేదు.**
1) లోక్‌సభ 2) రాష్ట్రవిధాన సభ
3) పంచాయతీ సంస్థలు
4) రాజ్యసభ

**26. భారత సుప్రీం కోర్టు 'న్యాయ సమీక్ష అధికారాన్ని' కలిగి ఉంది. న్యాయ సమీక్ష అంటే?**
ఎ) రాష్ట్ర హైకోర్టుల తీర్పులను సమీక్షించడం
బి) మంత్రి మండలి విధులను సమీక్షంచడం
సి) భారత రాష్ట్రపతికి సలహా ఇవ్వడం
డి) శాసన శాఖ ఆమోదించిన చట్టాలు, కార్య నిర్వాహక శాఖ ఆదేశాల రాజ్యాంగ బద్ధతను నిర్ణయించుట
**సరైన సమాధానం గుర్తించండి.**
1) ఎ, బి 2) బి, సి
3) డి 4) సి, డి

**27. రాష్ట్ర కార్యనిర్వాహణాధిపతి ఎవరు?**
1) గవర్నర్ 2) ముఖ్యమంత్రి
3) రాష్ట్ర క్యాబినెట్
4) రాష్ట్ర శాసన మండలి

**28. కింది వాటిలో సరికాని జత ఏది?**
ఎ) అశోక్ మెహతా కమిటీ–రెండంచెల వ్యవస్థ
బి) ఎం.ఎం.సింఘ్వి కమిటీ–న్యాయ పంచాయతీలు
సి) హనుమంతరావు కమిటీ–జిల్లా ప్రణాళిక
డి) దంత్‌వాలా కమిటీ–బ్లాక్ లెవల్ ప్రణాళిక
1) ఎ, బి 2) సి, డి
3) పైవన్నీ సరైనవే 4) ఎ, సి, డి

**29. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ పదవిలో ఎంతకాలం ఉంటారు?**
1) పార్లమెంట్ విశ్వాసం ఉన్నంత కాలం
2) ఆరు సంవత్సరాల కాల పరిమితి
3) రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంత కాలం
4) పైవన్నీ

**30. కింది వాటిని జపరచండి.**

| అధికరణ | అంశం |
|---|---|
| ఎ) 325 అధికరణ | 1) కుల, మత, వర్గ, వర్ణ తేడా ఆధారంగా ఓటు హక్కు నిరాకరించరాదు |
| బి) 326 అధికరణ | 2) సార్వత్రిక వయోజన హక్కు |
| సి) 327 అధికరణ | 3) శాసన సభ ఎన్నికల చట్టాలు |

1) ఎ–2, బి–1, సి–3
2) ఎ–3, బి–2, సి–1
3) ఎ–1, బి–2, సి–3
4) ఎ–1, బి–3, సి–2

**31. పాటల రికార్డింగ్‌ను ప్రత్యేక గదుల్లో నిర్వహించడానికి కారణం?**
1) బయటి ధ్వనులు రికార్డు కాకూడదని
2) ఆ గదిలోని ధ్వనుల ప్రతినాదం తగ్గించడానికి
3) పాటపాడే వ్యక్తి ఏకాగ్రత దెబ్బతినకుండా ఉండటానికి 4) 1, 2

**32. కింది వాటిలో సరైనవి ఏవి?**
ఎ) కనిపించే వస్తువు సమీపించే కొద్దీ ధ్వని పెరగడం
బి) సముద్రాల లోతును కనుగొనడానికి 'ప్రతిధ్వనిని' ఉపయోగిస్తారు
సి) నీలం, ఎరుపు, ఆకుపచ్చ రంగులు ప్రాథమిక రంగులు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఎ, సి

**33. కింది వాటిలో అతి శక్తిమంతమైనది ఏది?**
1) అతినీలలోహిత కాంతి
2) పచ్చకాంతి
3) ఎర్రకాంతి 4) పసుపు కాంతి

**34. కింది వాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.**
1) కాంతి సంవత్సరం కాలానికి ప్రమాణం
2) పాలను చిలికినప్పుడు వెన్న వేరు పడుతుంది. దీనికి కారణం అపకేంద్ర బలం
3) $4^{0}$C ఉష్ణోగ్రత వద్ద నీటి సాంద్రత గరిష్ఠం
4) చంద్రుడిపై ధ్వని వేగం శూన్యం

**35. కింది వాటిని జతపరచండి.**
ఎ) అమ్మీటర్ 1) తీగలో ప్రవహించే విద్యుత్
బి) వోల్టుమీటర్ 2) రెండు బిందువుల మధ్య గల పొటెన్షియల్ తేడా
సి) గాల్వానోమీటర్ 3) విద్యుత్ వలయంలో ప్రవహించే విద్యుత్
డి) పొటెన్షియో మీటర్ 4) ఘటం emf
1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–3, బి–2, సి–1, డి–4
3) ఎ–2, బి–3, సి–4, డి–1
4) ఎ–2, బి–1, సి–3, డి–4

**36. స్టెప్ డౌన్ పరివర్తకం విషయంలో సరైన ప్రవచనం ఏది?**
1) ఓల్టేజిని తగ్గిస్తుంది
2) విద్యుత్ ప్రవాహాన్ని పెంచుతుంది
3) విద్యుత్ శక్తిని పెంచుతుంది.
4) 1, 2

**37. అయస్కాంత పదార్థాలను ఉపయోగించి చికిత్స చేయడాన్ని ఏమంటారు?**
1) డయో థెరపీ 2) రేడియో థెరపీ
3) మాగ్నటో థెరపీ 4) ఫిజియో థెరపీ

**38. కింది వాటిలో సరైనది ఏది?**
ఎ) నీటి అసంగత వ్యాకోచం వల్ల $4^{o}$ C వద్ద నీటికి కనిష్ఠ ఘనపరిమాణం, గరిష్ఠ సాంద్రత ఉండును.
బి) నీటి అసంగత వ్యాకోచం వల్ల మంచు సాంద్రత నీటి సాంద్రత కంటే తక్కువ.
1) ఎ 2) బి
3) ఎ, బి 4. ఏవీకావు

## సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1–1 | 2–2 | 3–4 | 4–2 |
| 5–4 | 6–2 | 7–3 | 8–2 |
| 9–3 | 10–1 | 11–1 | 12–3 |
| 13–1 | 14–1 | 15–4 | 16–3 |
| 17–3 | 18–2 | 19–4 | 20–3 |
| 21–3 | 22–3 | 23–2 | 24–4 |
| 25–4 | 26–3 | 27–1 | 28–3 |
| 29–2 | 30–3 | 31–4 | 32–3 |
| 33–1 | 34–1 | 35–2 | 36–4 |
| 37–3 | 38–3 | | |

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639